ALLIANCE LITERARY FESTIVAL 2022

MEDIA REPORT

Publication: Eenadu
Date: 23-May-22



ఈనాడు
epaper.eenadu.net

# చరిత్రకు భాష్యం.. సాహిత్యానికి పట్టం

**బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే :** రాజధాని నగరంలోని అలయెన్స్ విశ్వవిద్యాలయంలో సాహిత్య ఉత్సవాలకు శనివారం రాత్రి తెరపడింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి రచయితలు, ప్రచురణకర్తలు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'చరిత్రలోని అంశాలను ఒక్కొక్కరు ఒక్కో కోణం నుంచి చూస్తారు. ప్రతి ఒక్కరి ఆలోచన, దృష్టికోణం, దానితో ఏర్పడే అనుబంధం వేర్వేరుగా ఉంటుంది. మొత్తం మీద చరిత్రలోని అంశాలతో అప్పటి సామాజిక, భౌగోళిక పరిస్థితులు, మానవ సంబంధాలను అర్థం చేసుకునేందుకు అవకాశం ఉంటుంది' అని చరిత్రను నేపథ్యంగా తీసుకుని రచనలు చేసే మను పిళ్లై పేర్కొన్నారు. పుస్తక పఠనంతో కలిగే ఉల్లాసాన్ని, మనోవికాసానికి సంబంధించి వినయ్ గురూజీ, జస్టిస్ సిస్తాని మాట్లాడారు. వారానికి ఒక పుస్తకం చొప్పున పదేళ్ల పాటు చదివితే మీరేమిటో మీకు అర్థమవుతుందని సీనియరు రచయిత చంద్రహాస్ చౌదరి పేర్కొన్నారు. రచయితలు జె.జగన్నాథన్, జోసీ జోసెఫ్, అనిందిత ఘోష్, అండలీప్ వాజిద్, మేఘన పంత్ తదితరులు యువ రచయితల కోసం కార్యశాలలు నిర్వహించారు. ఇండియన్ ఓషన్ బ్యాండ్ ప్రతినిధులు రెండు గంటల ప్రదర్శనతో సంగీతాభిమానులను అలరించారు. పర్యావరణ పరిరక్షణను ఇతివృత్తంగా తీసుకుని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జాగృతి కార్యక్రమాలను నిర్వహించారు.

విద్యుద్దీప కాంతుల నడుమ ఇండియన్ 'ఓషన్ బ్యాండ్' ప్రదర్శన

సాహిత్య ఉత్సవాల్లో మాట్లాడుతున్న వినయ్ గురూజీ

మనుపిళ్లై, ఆచార్య లిజు కురియకోసెల ముఖాముఖి

సాహిత్య ఉత్సవంలో మాట్లాడుతున్న జస్టిస్ జి.ఎస్.సిస్తాని

Date : 23/05/2022 EditionName : ANDHRA PRADESH( KARNATAKA ) PageNo :